
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
గురువారం 27 మార్చి 2025 : పేజీలు 8

కార్యకర్తల సంక్షేమమే

# టీడీపీ ధ్యేయం

సభ్యత్వం కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చైతన్య రెడ్డి

వార్త 4లో



- పిటీషన్లను తోసిపుచ్చిన న్యాయస్థానం
- యథావిధిగా చైర్మన్ ఎన్నిక
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- హైదరాబాద్ క్యాంపు నుంచి తిరిగొచ్చిన వైసీపీ జడ్పీటీసీలు
- వైసీపీ అభ్యర్థి రామగోవిందరెడ్డి చైర్మన్‌గా ఎన్నిక లాంఛనమే
- టీడీపీ అభ్యర్థి పోటీపై అయోమయం



జడ్పీ చైర్మన్ ఎన్నికకు..

# గ్రీన్‌సిగ్నల్

కడప బ్యూరో - మేజర్ న్యూస్

ఉమ్మడి కడప జిల్లా పరిషత్తు చైర్మన్ ఎన్నికకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. షెడ్యూలు ప్రకారమే ఎన్నిక జరపాలని సూచించింది. చైర్మన్ ఎన్నికను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్లను కోర్టు తోసిపుచ్చింది. దీంతో గురువారం జడ్పీ చైర్మన్ ఎన్నిక యథావిధిగా జరుగుతుంది. తొమ్మిది నెలలుగా ఇన్‌ఛార్జి పాలనలో కొనసాగుతున్న జడ్పీ చైర్మన్ స్థానానికి ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఈనెల 23న నోటిఫికేషన్ జారీ చేసింది. 27న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. అయితే ఈ ఎన్నికను సవాల్ చేస్తూ ఈనెల 25న హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఖాళీగా ఉన్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించకుండా చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ దాఖలు పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ టీడీపీకి చెందిన గోపవరం జడ్పీటీసీ సభ్యుడు జయరామిరెడ్డి పిటిషన్ వేశారు. తాను చైర్మన్ పదవికి పోటీ పడాలనే ప్రయత్నంలో ఉండగా, పులివెందుల, ఒంటిమిట్ట స్థానాలను ఖాళీగా ఉంచి, ఎన్నిక నిర్వహించడం ద్వారా ప్రత్యర్థి గెలుపునకు దోహదపడుతుందంటూ పిటిషనర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జడ్పీ చైర్మన్ ఎన్నికను వాయిదా వేసి ఖాళీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేవిధంగా ఆదేశాలివ్వాలంటూ కోరారు. దీనిపై విచారించిన న్యాయస్థానం బుధవారం తీర్పు వెలువడించింది. పిటీషన్లను తోసిపుచ్చుతూ చైర్మన్ ఎన్నికను రాష్ట్ర ఎన్నికల కమీషన్ ప్రకటించిన షెడ్యూలు మేరకు నిర్వహించాలని సూచించింది.

తొమ్మిది నెలలుగా ఇన్‌ఛార్జి పాలనలో కొనసాగుతున్న జడ్పీ చైర్మన్ ఎన్నికకు కడప జడ్పీ మీటింగ్ హాలులో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జడ్పీటీసీ సభ్యులందరూ ఈ ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని ఇప్పటికే అధికార యంత్రాంగం ప్రత్యేక ఆహ్వానం పంపింది. కాగా, చైర్మన్ అభ్యర్థిగా వైసీపీ నుంచి బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ సభ్యుడు ముత్యాల రామగోవింద్ రెడ్డి పేరును ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ ఇప్పటికే ఖరారు చేశారు. ఆ నేపథ్యంలో చాలా మంది జడ్పీటీసీలు తమ ఆర్థిక ఇబ్బందులను అధినేత ఎదుట ఏకరువు పెట్టారు. దీంతో జడ్పీటీసీలకు రూ. 20లక్షల చొప్పున సర్దుబాటు చేయాలని నిర్ణయించి మొదటి విడతగా రూ. 5లక్షలు అందజేసినట్లు ప్రచారం సాగుతోంది. ఎన్నిక ఎప్పుడు జరిగినా ఎంపిక బాధ్యతను కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డికి జగన్ అప్పగించారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో మిగతా 2పేజీలో

కడప సమగ్రాభివృద్ధే..

# లక్ష్యం

కట్టుబడి ఉందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప బ్యూరో - మేజర్‌న్యూస్:** కడప జిల్లాను అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విజయవాడలో జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండవ రోజు సదస్సుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాల అమలు తీరును కలెక్టర్ సీఎంకు వివరిం చారు. చేపట్టాల్సిన అభివృద్ధి అంశాలపై ప్రణాళి కను ఈ సందర్భంగా సీఎంకు అందజేశారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. రాయల సీమ జిల్లాల అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు. జోన్-5లోని ఈ జిల్లాల్లో హార్టికల్చర్, లైవ్‌స్టాక్ రంగాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గండికోట వంటి పర్యాటక ప్రాంతాలను టూరిజం సర్క్యూట్ కింద ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలన్నారు. టెంపుల్ టూరిజం కింద అభివృద్ధి చేసే అవకాశం ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించాలన్నారు. ఇప్ప టికే జిల్లాలోని కొప్పర్తిని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్రంతో కలిసి కృషి చేస్తున్నట్లు సీఎం తెలిపారు. సొంత జిల్లా అయినప్పటికీ వై యస్ జగన్ జిల్లా అభివృద్ధిపై ఏ మాత్రం దృష్టి పెట్టలేదని, పలు దీర్ఘకాలిక మిగతా 2పేజీలో

ప్రజా సమస్యల

# పరిష్కారానికి కృషి


ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**కడప సిటీ, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి గురువారం ఎమ్మెల్యే స్వగృహమునందు ప్రజాదర్బార్ నిర్వహించారు. ముఖ్యంగా కడప నగరంలో రోడ్లు డ్రై నేజీ త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి చాలా ఓపికతో ప్రజాసమస్యలు మిగతా 2పేజీలో

గోపవరం పంచాయతీ అభివృద్ధి కోసమే

# టిడిపిలో చేరాం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** గోపవరం పంచాయతీ అభివృద్ధి కోసమే టిడిపి లో చేరామని గోపవరం పంచాయతీ వార్డు మెంబర్స్, నాయకులు తెలిపారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో మండలంలోని గోపవరం పంచాయ తీలో సీనియర్ నాయకులు కొండయ్య ఆధ్వర్యంలో ఆరుగురు వార్డ్ మెంబర్లు, దాదాపు 200 మంది వైసీపీ నాయకులు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని టిడిపి కండువా కప్పి ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిగతా 2పేజీలో

# జడ్పీ చైర్మన్ ఎన్నికకు.. గ్రీన్‌సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

రామగోవింద్ రెడ్డి ఎన్నికకు మార్గం సుగమం కానుందని అందరూ భావించారు. జడ్పీ చైర్మన్ ఎన్నికపై కూటమి పార్టీల నేతలు పెద్దగా అసక్తి చూపలేదు. ప్రస్తుతం జడ్పీటీసీలుగా కొనసాగుతున్న వారిలో టీడీపీలో క్రియాశీలకంగా ఉండే వారు ఎవరు లేరు. దీంతో ప్రస్తుత చైర్మన్ ఎన్నిక గురించి టీడీపీ ఏమాత్రం ఆలోచించడం లేదు. ఈ క్రమంలో గురువారం జరిగే చైర్మన్ ఎన్నిక వైసీపీకి లాంఛనమేననే నిర్ణయానికి వచ్చారు. అయితే ఆగస్టులో అధినేత వైయస్ జగన్ వద్ద ఒప్పందం మేరకు తమకు చెల్లిస్తామన్న మొత్తాల పరిస్థితి ఏమిటని ప్రస్తుతం వైసీపీ జడ్పీటీసీలు ప్రశ్నిస్తున్నారు. ఆమొత్తం చెల్లిస్తేనే తాము సమావేశానికి హాజరవుతామని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై వైసీపీ జడ్పీటీసీలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ అధిష్టానం ఏర్పాటు చేసిన క్యాంపుకు వెళ్ళినా పెండింగ్ బ్యాలెన్స్‌పై పట్టువీడలేదు. అయితే రామగోవిందరెడ్డి మాత్రం మొదట్లో చెప్పినంత తాను ప్రస్తుతం ఇచ్చుకోలేనని ఖరాకండిగా చెప్పడంతో వైసీపీ కీలక నేతలు సర్దిచెప్పినట్లు తెలిసింది. మొదట ఒప్పందం రూ.20 లక్షలను కాస్తా రూ.13.50 లక్షలకు తగ్గించినట్లు తెలుస్తోంది. అందులో రూ.5లక్షలు ఇప్పటికే ఇచ్చినట్లు చెబుతుండగా మిగిలిన రూ.8.50 లక్షలు చైర్మన్ ఎన్నిక పూర్తికాగానే అందించేలా జడ్పీటీసీలను ఒప్పించినట్లు జడ్పీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. దీంతో శిబిరంలోని జడ్పీటీసీలందరిని ఇప్పటికే కడపకు తరలించారు. వీరిని నేడు నేరుగా జడ్పీ సమావేశానికి తీసుకొచ్చే అవకాశం వుంది. అయితే క్యాంపులో ఎంత మంది జడ్పీటీసీలు ఉన్నారు అనేది మాత్రం స్పష్టంగా తెలియడం లేదు. 30 మంది ఉన్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నా 28 మంది జడ్పీటీసీలు మాత్రమే క్యాంపుకు హాజరైనట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితులను చూస్తే వైసీపీ జడ్పీటీసీలు అందరూ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

**టీడీపీ పోటీలో లేకున్నా వీడని భయం..**

జడ్పీ చైర్మన్ ఎన్నికకు సంబంధించి టీడీపీ పార్టీ నుంచి ఎటువంటి పోటీ లేకున్నా వైసీపీలో మాత్రం భయం వీడటం లేదు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా జడ్పీ చైర్మన్ స్థానం చేజారిపోయే ప్రమాదం ఉందని భావించి వైసీపీ అతిజాగ్రత్తగా వ్యవహరిస్తోంది. టీడీపీకి సాంకేతికంగా ఒకరు మాత్రమే జడ్పీటీసీ ఉన్నారు. మరో ఐదుగురు సార్వత్రిక ఎన్నికలకు ముందు ఆపార్టీలో చేరారు. ఇలా బలాబలాలను చూసుకుంటే వైసీపీ అభ్యర్థి రామగోవిందరెడ్డి చైర్మన్ అభ్యర్థిగా ఎన్నిక లాంఛనమేనని చెప్పొచ్చు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

(మొదటి పేజీ తరువాయి)



విని ప్రజల ఆర్జీలను స్వీరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అత్యవసరమైనట్టు వాటిని తక్షణమే యుద్ధ ప్రాతిపదికన సమ స్యల ను పరిష్కరించాలని కార్పొరేషన్ జిల్లా ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేశారు అధికా రంలో ఉన్న కూటమి ప్రభుత్వం పేద ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు కోసం ప్రతి గురువారం ప్రజా దర్బార్ నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశిం చింద న్నారు. అందులో భాగంగానే కడప నగర అభివృద్ధి కోసం ఏ ఒక్క పేదవాళ్లసమ స్య పరిష్కారం కాలేదని మా దృష్టికి తెస్తే వెంటనే పరిష్కారం అయ్యేందుకు మేము కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# గోపవరం పంచాయతీ అభివృద్ధి కోసమే టిడిపిలో చేరాం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జరుగుచున్న అభివృద్ధిని గుర్తించిన వైసీపీ ప్రజాప్రతినిధులు కూటమి లో చేరుతున్నారని, వారందరికీ అభివృద్ధి విషంలో సహకారం అందిస్తామని తెలిపారు. పార్టీలో చేరిన గోపవరం పంచాయతీ సీనియర్ నాయకులు కొండయ్య మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల సమయంలో చేసిన ఒప్పందాన్ని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు విస్మరించి ఉప సర్పంచి పదవిని తమకు కాకుండా చేస్తున్నారని, ఎమ్మెల్యే సహకారంతో పంచాయతీ అభివృద్ధి కోసమే టిడిపి లో చేరామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో గోపవరం పంచాయతీ వార్డు మెంబర్స్ మండ్ల రమాదేవి, గాయత్రీ, లక్ష్మిదేవి, ఆది రెడ్డి, రామ లక్ష్మమ్మ, లక్షి దేవి, నాయకులు వెంకట రాముడు, పురుషోత్తం, నరసింహ, రవి, వెంకట్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, చంద్రహాస్ రెడ్డి, సూరజ్ తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు బచ్చల ప్రతాప్, పొట్టు లక్ష్మిరెడ్డి, అల్లబకాష్, లక్ష్మణ్, సాకం నాగేశ్వర్ రెడ్డి, దొడియం సుబ్బారెడ్డి, పుల్లయ్య, గౌస్, జయరామ్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, వెంకట రాముడు, మల్లెల భాస్కర్, రమణ, పీరా, సుధాకర్, డీలర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


## కడప సమగ్రాభివృద్ధే.. లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలు ఉన్నాయని, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లాకు సంబంధించిన అంశాలను సీఎం దృష్టికి తెచ్చారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు తీరుపై కూడా సమగ్రంగా వివరించారు.

## జడ్పిటిసి రవికుమార్ రెడ్డికి మాతృ వియోగం

**పలువురు వైఎస్ఆర్సిపి నేతలు పరామర్శ**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేంపల్లి జెడ్పిటిసి సభ్యులు ఎం. రవి కుమార్ రెడ్డికి మాతృవి యోగం కలిగింది. గత కొద్ది రోజులుగా తీవ్ర అస్వస్థతో బాధ పడుతున్న తల్లి మాచిరెడ్డి లక్ష్మీన రసమ్మ (84) బుధవారం కడప లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో కన్నుమూశారు. లక్ష్మీ నరసమ్మ పార్టివదేహాన్ని స్వగృహమైన వేంపల్లి మండలం గిడ్డంగివారిపల్లె గ్రామానికి తర లించారు. అనంతరం కుమారులు మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, కుమార్తెలు కళావతి, హరిప్రియ లు స్వగృహానికి చేరుకొని కంటతడి పెట్టారు. అనంతరం కందుల ఇంజనీరింగ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ అధినేత చం ద్ర ఓబుల్ రెడ్డి (నాని), కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రీని వాసులు, మునేష్, దస్తగిరి, వైయస్సార్సీపీ నాయకులు సింగారెడ్డి. రామచంద్రారెడ్డి, గరిసా. వెంకట రెడ్డి, వెంకట నారాయణ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# పిల్లల్లో నైపుణ్యాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పిల్లల్లో నైపుణ్యాభివృద్ధే లక్యంగా అంగన్వాడీ టీచర్లు పని చేయాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్లు నాగ సుభాషిణి, సుబ్రదలు పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలోని ఉర్దూ పాఠశాలలో చక్రాయపేట మండలంలోని ఆయా గ్రామాల్లో పని చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు పులివెందుల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ భీ - పడాయిభీ అనే వాటిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థ ద్వారా ఇటు పిల్లల్లోనూ, గర్భిణీల్లోనూ పోషకాలతో కూడిన ఆహారంతో పాటు వారి జీవన విధానంలో మార్పులు తెచ్చేలాగ ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసిందని చెప్పారు. పిల్లల ఆకర్షించేలా ఆట పాటలతో విద్యను నేర్పించాలని కోరారు. బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి చిన్నారికి ప్రతిరోజూ కనీసం రెండు గంటల పాటు నాణ్యత గల ప్రీ-స్కూల్ బోధన అందించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమం కొత్త విద్యా విధానం యొక్క సూత్రాలకు అనుగుణంగా, మాతృభాషలో విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. భారత దేశంలో




గ్రామీణ పిల్లల సంరక్షణ కేంద్రం అంగన్వాడీ కేంద్రాలు అన్నారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, బాల్య విద్యను అందించడంలో అంగన్‌వాడీలు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో వేంపల్లె సూపర్ వైజర్ స్వర్ణలత అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సదరం స్లాట్స్ ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ప్రారంభం

**లింగాల, మేజర్‌న్యూస్:** సదరన్ క్యాంపులు రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయడం అందరికీ తెలిసిన విషయమే మళ్లీ సదరం స్లాట్స్ ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి తిరిగి ప్రారంభం రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షనర్ల వెరిఫికేషన్ కారణంగా జనవరిలో విడుదల కావలసి సదరం స్లాట్స్ నిలిపివేయబడ్డాయి. దివ్యాంగ సంఘాల విజ్ఞప్తుల మేరకు, వెరిఫికేషన్తో పాటు ప్లాట్లను తిరిగి ప్రారంభించి, అర్హులైన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్నారు. ఈ ప్లాట్లు ఎంపిక చేసిన ఏరియా, జిల్లా, టీచింగ్ ఆసుపత్రులు జి జి హెచ్, లలో ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటాయి. ఏప్రిల్ 1, 2025 నుండి ఈ సేవలు అమలులోకి వస్తాయని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ డాక్టర్ ఎ. సిరి ఐఏఎస్, తెలిపారు. వినియోగదారులు చదివి నయం చేసుకోవాలని వారు అన్నారు.

# ఆవుల మృతికి పంచాయతీ అధికారులే బాధ్యత వహించాలి

**భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్**

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేంపల్లి పట్టణంలోని పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆవులు మృతి చెందుతున్నాయని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ ఆరోపించారు. ఈ మేరకు సాయిబాబా దేవాలయం ఎదురుగా ప్రమాదవ శాత్తు గోతిలో పడి మృతిచెందిన ఆవుకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు దాదాపు పది ఆవులు మృతి చెందాయని పలుమార్లు పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ట్రాఫిక్కు అంతరాయం గా ఉన్నాయి వాటిని గోశాలలకు తరలించాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టిం చుకోకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు.జంతు సంరక్షణ చట్టం క్రింద ఆవులను విచ్చలవిడిగా వీధుల్లో కి తోలుతున్న వారిపై, పంచాయితీ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి భవిష్యత్తు లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. గోవులలో సమస్త దేవతలు నిక్షిప్తమై ఉన్నాయని ధర్మ శాస్త్రాలు చెబుతున్నాయని అన్నారు. హిందువులు దేవతలకు ప్రతిరూపాలుగా ఆవులను ఆరాధిస్తారని అటువంటి ఆవుల విషయంలో హిందువుల మనోభావాలను గౌరవించకుండా వాటి మృతికి కారణం అవుతున్న అధికారులకు ఆపాపం ఊరికేపోదని అన్నారు. ప్రజల



వద్ద ముక్కు పిండి పన్నులు వసూలు చేయడం లో ఉన్న శ్రద్ధ ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యలమీద లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్. మునగల వెంకటరమణ ప్రసాద్ రెడ్డి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర విశ్రాంత పశు వైద్యాధికారి నక్కా రాజారామ్ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ జంగిటి హరి కృష్ణ, శానటరీ మేస్త్రి మల్లికార్జున విహెచ్‌పి నాయకులు నల్లంగారి వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మత సంప్రదాయాలను గౌరవించాలి


## ప్రశాంతంగా పండుగలను జరుపుకోవాలి – జిల్లా శాంతి కమిటీ సమావేశంలో జేసీ అదితి సింగ్



**కడప ప్రతినిధి,మేజర్‌న్యూస్ :** మత సంప్రదాయాలను గౌరవిస్తూ.. శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో భక్తి భావంతో రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగలను నిర్వహించుకునేలా.. జిల్లా శాంతి కమిటీ సభ్యులు సమన్వయ సహకారాలు అందించాలని జేసీ అదితి సింగ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు... జిల్లాలో రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగల నిర్వహణపై జేసీ అదితిసింగ్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, కడప మున్సిపల్ కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చిన్నయ్య హాజరయ్యారు. ఈ సం దర్భంగా జేసీ మాట్లాడుతూ. శాంతియుత ఆనంద వాతావరణంలో, ఒకరి మతాచారాలను మరొకరు గౌరవించుకుంటూ భక్తి శ్రద్ధలతో రంజాన్, ఉగాది, శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించుకుకోవాలని.. శాంతి కమిటీ సంఘం సభ్యులను ఆదేశించారు. అందుకోసం... అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పండుగ ఏర్పాట్లు, ఉత్సవాలు సజావుగా జరిగేలా ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. మత సామరస్యానికి ప్రతీకగా.. అన్ని మతాల ప్రజల సహకారంతో.. మజీద్ లు, ఈద్గాలు, దేవాలయాల వద్ద ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రార్థనలు, పూజలు జరిగేలా చూడాలన్నారు. పండుగ వేడుకల సమయంలో ఆలయాలు, మజీద్ ల అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులను జేసీ ఆదేశించారు. ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారులకు, పోలీసు సిబ్బందికి సమాచారమివ్వాలన్నారు. అనవసరమైన విషయాలను అత్యుత్సాహంతో.. సోషల్ మీడియాలలో పోస్టు చేయడం వంటి చర్యలను అరికట్టేలా శాంతి కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో పోలీసు శాఖ అప్రమత్తంగా వుండాలన్నారు. పోలీస్ శాఖ ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగ వేడుకలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి భావంతో జరుపుకునేందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, శాంతిభద్రతలకు, మత సామరస్యానికి ఇబ్బంది కలగకుండా ప్రార్థనలు, పూజలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలను శాంతి కమిటీ సభ్యులు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పండుగ దినాల్లో నిరంతర నీటి సరఫరా, విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లపై.. పలువురు శాంతి కమిటీ సంబుల అభిప్రాయాలను జేసీ స్వీకరించారు. సమావేశంలో శాంతి కమిటీ సభ్యులు, పోలీసు శాఖ, వివిధ శాఖల అధికారులు, మైనారిటీ దేవాదాయ శాఖ అధికారులు, పలువురు అలయ అర్చకులు, మౌజమ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కొరముట్ల సుబ్బరాయుడు ఆకస్మిక మృతి

### నివాళులు అర్పించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట, టిడిపి జిల్లా అధ్యక్షుడు వాసు



**కడప, మేజర్‌న్యూస్ :** ప్రముఖ బిసి నాయకుడు స్వర్గీయ సిఆర్ఐ సుబ్బారెడ్డి సోదరుడు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు మేనమామ కొరముట్ల పెద్దసుబ్బరాయుడు (75) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మరణవార్త తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షుడు , పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, కడప నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అఫ్జల్ ఖాన్, రోడ్డు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. చంద్రశేఖర్, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టటర్ సంగినాథం ఆంజనేయులు, పల్లా రాధాక్రిష్ణ, సిఆర్ఐ సునీల్, డాక్టర్ పల్లా భాస్కర్, నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రామక్రిష్ణారెడ్డి, తదితరులు ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం మండల పరిధిలోని టీ చదిపిరాళ్ల, రామచంద్రపురం గ్రామ పొలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ ప్రతి రైతు భూసార పరీక్షలకు అనుగుణంగా రసాయన ఎరువులను వాడాలని మోతాదుకి మించి వాడినట్లయితే భూమి సారవంతాన్ని కోల్పోయి, చౌడుబారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సాయిల్ టెస్టింగ్ లాబరేటరీ నుండి రాధాదేవి, సత్యదేవి, వ్యవసాయ అధికారి పాల్గొన్నారు. రాధాదేవి మాట్లాడుతూ భూమి యొక్క సారవంతాన్ని పెంపొందించుకొనుటకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ఆచరించాలని, సేంద్రీయ ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు, జీవన ఎరువులు, వర్మీ కంపోస్ట్ వాడకాన్ని, పెంచాలని తెలిపారు. కడపలోని ఊటుకూరు ప్రాంతంలో ఉన్న భూసార పరీక్షా కేంద్రంలో రైతులకు ఉచితంగా భూసార పరీక్షను, నీటి పరీక్షను చేస్తారని తెలియజేశారు. వ్యవసాయ అధికారి సత్యాదేవి మాట్లాడుతూ మట్టి నమూనాలు ఏ విధంగా పొలంలో నుండి సేకరించాలనేది రైతులకు వివరించారు. సూక్ష్మధాతు లోపాలను నివారించుకొనుటకు తగు చర్యలను తీసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఎం. సరస్వతి ఆధ్వర్యంలో సాయిల్ హెల్త్ కార్డులను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సన్నా చిన్నకారు రైతులు నీటి కుంటలను ఏర్పాటు చేసుకొనుటకు ఉపాధి హామీ పథకం ద్వారా, దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు టి. మమత, రైతులు పాల్గొన్నారు.

## వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో బుధవారం మోపురి రామయ్య మోపిరి నారాయణమ్మ మనవరాలు రిషిత మొదటి పుట్టినరోజు సంధర్భంగా వికాస్ విహార్ దివ్యాంగుల పాఠశాలలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ పుట్టినరోజులకు, పెళ్లిరోజులకు, వృద్ధాశ్రమాలకు, అనాధ స్కూల్ పిల్లలకు అన్నదానం చేయడం చాలా మంచిదని, ఇప్పటికీ మన ప్రొద్దుటూరులో కొంత మందే అన్నదానాలు చేస్తున్నారు చాలా మంచిది వారికి నాకృతజ్ఞతలు తెలియచేస్తు ఇంకా చాలా మంది చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చదల రాము, కొండయ్య, మేడం ఝాన్సి పాల్గొన్నారు.

## మాస శివరాత్రి సందర్భంగా శివాలయంలో కళ్యాణం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా ఉదయం రుద్రహోమం, సాయంత్రం శివ పార్వతుల కల్యాణం నిర్వహిస్తున్నామని ఆలయ ఈ.ఒ కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి ఉన్న భక్తులు ఈ హోమాలలో పాల్గొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందాలని సూచించారు.

## తమ జీవనాధారమైమ రూంను కోల్పోయాం

### తమకు న్యాయం చేయాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తమ జీవనాధారమైమ రూంను కోల్పోయామని, తమకు న్యాయం చేయాలని పట్టణానికి చెందిన ఎం. ఓబుళ కొండయ్య, సావిత్రి దంపతులు కోరారు. బుధవారం వారు మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో సావి త్రికి పసుపు కుంకుమల క్రింద అరసెంటు స్థలం పుట్టింటి వారు ఇచ్చారని, ఓబుళ కొండయ్య వృత్తి రీత్యా లారీ డ్రైవర్ కావడంతో ఆ స్థలంలో రూం ఏర్పా టు చేసి అద్దెకు ఇస్తే జీవనానికి ఆసరాగా వుంటుందని రూం వేసి అద్దెకు ఇచ్చామని వివరించారు. కాగా గత ఆదివారం అర్ధరాత్రి ఈ రూం బంజరు స్థలంలో వుందని పంచాయతీ అధికారులు సర్పంచి శివ చంద్రారెడ్డి ఆదేశాల మేరకు తొలగించారని తెలిపారు. పేద వారైన తాము కొత్తపల్లె సర్పంచి శివ చంద్రారెడ్డిని తమ రూము తొలగించ రాదని వేడుకున్నామని, లాయర్ ద్వారా నోటీసు తెచ్చినా ఫలితం లేకుండా పోయిందన్నారు. తాము జీవనాధారం కోల్పోయామని, కావున కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## ప్రకృతి వ్యవసాయములో ఏటీఎం మోడల్



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని ఇంటి ఓభయపల్లి గ్రామంలో మండల్ కన్వీనర్ మాధవ రెడ్డి సొంత పొలం నందు ప్రకృతి వ్యవసాయ విధానములో ఏటీఎం మోడల్ వేయడం జరిగింది. నాలుగు అడుగుల బెడ్లు తయారు చేసుకుని మధ్యలో ఒక్క అడుగు కాలువ చేసి బెడ్లపైన ఘనజీవామృతం చల్లుతూ గడ్డ జాతికి సంబంధించిన క్యారెట్, ముల్లంగి, బీట్రూట్, ఆకుకూరలు సంబంధించిన మెంతి, కొతిమీరి,చుక్కాకు, పలకలాకు ఒకటి తర్వాత ఒకటి వేయడం జరిగింది. ఎండలకు తట్టుకునేలా మధ్యలో మొక్కజొన్న పెట్టడం చుట్టూ రక్షక పంటగా జొన్న,సజ్జ వేయడం తీగజాతిగా బీర,సొర, కాకర, గుమ్మడి వేయడం జరిగింది. కాలువలకు బెండ,మొటిక, టమోటా, వంగ, మిరప పెట్టడం జరిగింది. 15 రోజుల నుండి ఆకుకూరలు, 60 నుండిగడ్డ జాతి, 2 నెలలు కూరగాయలు వచ్చేలా ప్లాన్ చేసి ఈ మోడల్ వేయడం జరిగింది. వీటికి ఎలాంటి పురుగు మందులు రసాయన ఎరువులు లేకుండా పండించుకోవడం వల్ల ఆ ఇంటిలో ఆరోగ్యంగా కూరగాయలు వండుకొని తిన వచ్చు ఈ మోడల్ వేయడం వలన కూరగాయలు ఎనీ టైం ఆదాయాన్ని పొంద వచ్చని వాటి ఉద్దేశంగా మోడల్ చేయడం జరిగింది. మోడల్ మేకర్ యామినీ లత ఆధ్వర్యంలో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, పిఆర్పి జయ నాయక్, ఎంపీమ్ షాప్ ఓనర్ ఉదయ్ కృష్ణారెడ్డి, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ రవి, సాహితీ, శోభరాణి ,శశికళ, జయలక్ష్మి, అరుణ, బాదుల్లాబీ,గంగాభవాని, యశోద,హరిత,జయలక్ష్మి, పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయం ద్వారా ఆకుకూరలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



కలసపాడు **మేజర్‌న్యూస్:** పకృతి వ్యవసాయం ఏటీఎం మోడల్ రైతు ఓబులాపురం జయ ప్రసాద్ చెన్నారెడ్డి పల్లె నందు ఏర్పట్ చేయటం జరిగింది ఇందులో వేసిన కూరగాయలు క్యారెట్ బీట్ రూట్ ముల్లంగి బెండ మటిక మొక్కజొన్న బీన్స్ గోంగూర పాలకూర తోటకూర మెంతికూర కొత్తి మీరా కాకర బీర సొర మొదలగునవి ఏర్పాటు చేసి ముందుగా భూమిలో గణజీవమృతం వెదచల్లి బీజమృతంతో విత్తన శుద్ధి చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ రాజశేఖర్ రెడ్డి ఐ సి ఆర్ పి మధుసూదన్ తిరుపాల్ రైతులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అధికారి



**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిలమకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమామహేశ్వరరావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయంలో పరిధిలో వ్యాధి నిరోధక టికాలు వేసే సెంటర్‌ని తనిఖీ చేసి ఐస్ ప్యాక్ లను తగినంత టెంపరేచర్‌లో పెట్టుకోవాలని,ఓపెన్ వయల్ పాలసీ సక్రమంగ నిర్వహించాలని,డ్యుయల్ లిస్ట్‌లో ఉన్న గర్భవతులు, పిల్లలకు టీ కాలను తప్ప నిసరిగా వేయాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక అర్యోగ కేంద్రం రికార్డ్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ గణేష్ కుమార్ రెడ్డి, సి హెచ్ ఓ ముని రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ నాగముని రెడ్డి, స్టాఫ్ నర్సులు జయలక్ష్మి భారతి, శ్యామల పాల్గొన్నారు.

# ఎక్కువ మంది పిల్లల్ని కనమని ముఖ్య మంత్రి చెప్పడం విడ్డూరం, హాస్యాస్పదం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసిరెడ్డి

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఎక్కువ మంది పిల్లల్ని కనండి,జనాభా పెరగాలి,ఇది అత్యంత అవశ్యం అని ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు గారు పదేపదే చెప్పడం,నిన్న కూడా కలెక్టర్ల సమావేశంలో చెప్పడం విడ్డూరం,హాస్యాస్పదం. ప్రపంచం లో 242 దేశాలున్నాయి. ప్రపంచ జనాభా 809 కోట్లు. ఇందులో భారత దేశ జనాభా 144 కోట్లు.చైనా జనాభా 142 కోట్లు. అమెరికా జనాభా 34 కోట్లు. ఇప్పటికే చైనాను దాటాము.ప్రపంచంలో నెంబర్ 1 స్థానంలో ఉన్నాము. ప్రపంచ జనాభాలో భారత్ జనాభా18శాతం. ప్రపంచ విస్తీర్ణం లో భారత్ విస్తీర్ణం 2.4 శాతం. జన సాంద్రత (చదరపు కిలోమీటర్ కు జనాభా) విషయం లో కూడా మన దేశం లో ఎక్కువ. జనాభా చదరపు కిలోమీటర్ కు ప్రపంచ స్థాయిలో 55,భారత్ లో 488,చైనా లో 151,అమెరికా లో 38,రష్యాలో 9. రాష్ట్రం లో,దేశం లో వున్న జనాభా కే,ప్రత్యేకించి యువతకు ఉపాధి,ఉద్యోగాలు లేవు.మద్యం,డ్రగ్స్,గంజాయి కి బానిసలై సంఘ వ్యతిరేక శక్తులుగా తయారై తల్లి దండ్రులకు భార మవుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా,దేశ వ్యాప్తంగా స్థానికులకే ఉద్యోగాలు, ఉపాధి అన్న భావన రోజురోజుకూ పెరిగిపోతోంది.అమెరికా తదితర దేశాలలో వున్న ప్రవాస భారతీయులు ఉద్యోగాలు, ఉపాధి వదులుకొని దేశా నికి తిరిగి వచ్చే పరిస్థితులున్నాయి. దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగం, నిరక్షరాస్యత,పేదరికం ఎక్కువ గా వున్నాయి. ఆకలి సూచి కలో, సంతోష సూచికలో అట్టడుగు స్థాయి లో ఉన్నాము. మన పొరుగు దేశాలు పై సూ చికలలో మనకంటే బాగున్నా యి. పులిని చూచి నక్క వా తలు పెట్టుకున్నట్లుంది.జపాన్ ,మరికొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గిపోతూ వుంది,యువత తగ్గిపోతూ వుంది, వృద్ధులు ఎక్కువైపో తున్నారు, మనకూ ఆ పరిస్థితి రాకుండా వుండాలంటే ఎక్కువమంది పిల్లల్ని కనాలని ముఖ్య మంత్రి గారు చెప్పడం సమర్థనీయం కాదు.జపాన్ ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశం.ఆ దేశ జనాభా కేవలం 12 కోట్లు మాత్రమే.జన సాంద్రత కూడా 340 మాత్రమే.మనకంటే తక్కువ. ముఖ్య మంత్రి గారు ఈ విషయంలో పునరాలోచించాలి.



# కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** కార్యకర్తలే టీడీపీ బలం. కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ద్యేయంగా రాష్ట్ర మఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు గారి ఆదేశాలతో ఐటీ మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. నగర సమీపంలోని బిల్టాప్ పుత్తా ఎస్టేట్ టీడీపీ కార్యాలయంలో బుధవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహా రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది పైగా సభ్యత్వం కలిగిన అతి పెద్ద పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. కమలాపురం నియోజకవర్గం లో 51,015 మంది సభ్యత్వం నమోదు చేసి రికార్డు స్థాయి సాధించామన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహా రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ కార్యకర్తల సంక్షేమం కోసం తామెప్పుడూ ముందుంటామని, వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గం లోని ఐటీడీపికి చెందిన బాబా పకృద్దీన్, బిట్టి అది, మణికంఠ, నరసింహా చారి, దర్బార్, నబీ, సూర్యనారాయణ రెడ్డి, పట్టాభి రాఘవ, మదన్, రాఘవ, తిలక్, శివ నందా, సురేష్ తో పాటు 36 మంది ని సన్మానం చేశారు. అనంతరం టీడీపీ కార్యాకర్తలు, నాయకులు తెలుగుదేశం కుటుంబం సభ్యుల సభ్యత్వం కార్డులను టీడీపీ భూతు ఇంచార్జ్ లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లకు ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, టీడీపీ ఉపాధ్యక్షులు పుత్తా నర్సింహారెడ్డిలు అందజేశారు.

# దొంగతనం చేస్తు పట్టుబడ్డ యువకులు

**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** చెడు వ్యసనాలకు బానిసలై కష్టపడ కుండా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో ఒంటరిగా ఉన్న మహిళలను ఎంచుకుని వారికి మాయ మాటలు చెప్పి బంగారు దొంగతనం చేస్తున్న ఇద్ద రు యువకులను బుధవారం యర్రగుంట్ల సిఐ నరేష్ బాబు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ నరేష్ బాబు మాట్లాడుతూ యర్రగుంట్ల పట్టణం ప్రకాష్ నగర్ కి చెందిన సంగటి ప్రణయ్ కుమార్ వయస్సు 21 సం, ఇంకో మైనర్ బాలుడు ఇద్దరు కలిసి చెడు వ్యసనాలకు బానిసలై వారి అవసరాలకు, ఖర్చులకు డబ్బులు సరిపడక ఏవైనా దొంగతనాలు చేసి డబ్బు సంపాదించుకోవచ్చు అనే దూరాలోచనతో ఇరువురు కలిసి మధ్యాహ్న సమయాలలో జన సంచారం ఎక్కువగా ఉండదు కాబట్టి ఇళ్ళల్లో ఒంటరిగా ఉన్న మహిళల వద్దకు వెళ్ళి వారితో ఏదైనా విషయం గురించి మాటలు చెబుతూ వారి మెడలలో ఉన్న బంగారు గోలుసులను లాక్కొని వెళ్ళి అవి అమ్ముకుని వచ్చిన డబ్బులతో వారి అవసరాలను తీర్చుకునే వాళ్ళు, ఈ క్రమంలోనే మళ్ళీ వారి అవసరాలకు సరిపడే డబ్బులను సంపాదించుకోవాలని నిర్ణయించుకొని సోమవారం మధ్యాహ్నం సుమారు 2.00 గంటల ప్రాంతంలో, మహేశ్వర్ నగర్ లోని కొన్ని వీధులలో తిరుగుతూ ఉండగా ఒక ఇంటిలోని వసారాలో చిల్లర అంగడి పెట్టుకొని ఒంటరిగా లక్ష్మీదేవి అనే మహిళ కనిపించింది, వెంటనే ప్రణయ్ కుమార్ ఆ మహిళ దగ్గరికి ఒక సారి వెళ్ళి ఒక వాటర్ ప్యాకెట్ తీసుకొని ,చుట్టూ పక్కన మరియు ఇంటిలో ఎవరు లేరని నిర్ధారించుకున్న తర్వాత ఇరువురు కలిసి మరలా ఒక సారి అంగడి దగ్గరికి వెళ్ళి సిగరెట్లు, నీళ్ల ప్యాకెట్లు కావాలని సదరు మహిళను అడిగి ఆమె అవి ఇచ్చే సమయములో ఆమె మెడలో ఉన్న బంగారు గోలుసును లాక్కొని వెళ్ళేలా మాట్లాడుకుని , ఇద్దరూ కలిసి షాపు దగ్గరికి వెళ్ళి సిగరెట్లు మరియు నీళ్ళ ప్యాకెట్లు కావాలని అడుగగా, ప్రణయ్ కు సిగరెట్లు ఇచ్చి నీళ్ళ ప్యాకెట్ల ఇవ్వడం కొరకు వెనుకకు లక్ష్మీ దేవి తిరగగానే, ప్రణయ్ కుమార్ లక్ష్మీ దేవి మెడ మీద చేయి వేసి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని పారి పోవడానికి ప్రయత్నించగా, లక్ష్మీదేవి గట్టిగా కేకలు వేయడంతో , ఆమె కేకలు విని ఆమె ఇంటిలో నుండి లక్ష్మీదేవి భర్త ఈశ్వర్ రెడ్డి మరియు ఆ వీధిలోని కొంత మంది వ్యక్తులు రాగా, అది గమనించిన ఇద్దరు యువకులు అక్కడి నుండి పారిపోయినారు.ఈ ఘటనలో లక్ష్మీదేవి మెడలోని బంగారు గొలుసు మాత్రం వారి చేతికి దొరకలేదు. లక్ష్మీ దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న సమయంలో బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో ఎర్రగుంట్ల నుంచి%% ప్రొద్దుటూరు వెళ్లే దారిలో హనుమన గుత్తికి వెళ్ళే దారిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నామని ఆయన అన్నారు.అలాగే కొత్త వ్యక్తులు ఎవరైనా వీధుల్లో అనుమానాస్పద రీతిలో సంచరిస్తూ ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని, ఈమధ్య కాలంలో యర్రగుంట్ల పట్టణంలో ఒంటరిగా ఉన్న మహిళలు, ముసలి వారిపైనే దొంగలు గురి పెడుతున్న కారణంగా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.



# పోలీసుల విచారణకు హాజరైన వైసీపీ కార్యకర్త పవన్


**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైసీపీ కార్యకర్త, వైకాపా కడప సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ పవన్ కుమార్ ను పులివెందుల పోలీసుల ఎదుట విచారణకు బుధవారంహాజం ˊయ్యారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో రెండో నిందితుడిగా ఉన్న సునీల్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పవన్ పై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పులివెందుల పోలీసులు పవన్ కుమార్ ను రెండవ రోజువిచారణకు పిలిచారు.



# కాశినాయన క్షేత్రంలో ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని శాశ్వత పరిష్కారం చూపాలని వినతి

## త్వరలో జగన్మోహన్ రెడ్డి జ్యోతి క్షేత్రాన్ని సందర్శిస్తారు - జగన్మోహన్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి.

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** విజయవాడ తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి మరియు నియోజకవర్గ నాయకులు కలవడం జరిగింది. కడప జిల్లా కాశి నాయన మండలంలో జ్యోతి క్షేత్రంలో ఇటీవల జరిగిన ఆలయ నిర్మాణాలను కూల్చివేత సంఘటన గురించి ఎమ్మెల్సీ జగన్మోహన్ రెడ్డి కి వివరించడం జరిగింది. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ఫారెస్ట్ క్లియరెన్స్ అనుమతులు వచ్చేలా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విన్నవించడం జరిగింది. జగన్ ఆలయ సమస్య తీవ్రతను అర్థం చేసుకొని సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మరియు కేంద్ర మంత్రులను కలిసి శాశ్వత పరిష్కారం కొరకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్సీ తెలిపారు. అలాగే త్వరలో కాశినాయన క్షేత్రాన్ని సందర్శించేందుకు జగన్మోహన్ రెడ్డి వస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్లో హనుమంతు రెడ్డి, రామకృష్ణారెడ్డి, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, పార్టీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, గంటా రమణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.



# జేఎన్టీయూ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు కడప జిల్లా పోలీస్ కళా జాగృతి బృందం వారిచే కడప జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ కళా జాగృతి బృందం వారిచే "సే నో టు డ్రగ్స్ సేవ్ యువర్ లైఫ్" అంటూ మత్తు పదార్థాలపై నాటిక,పాటల రూపంలో అవగాహనను కల్పించారు.మత్తు పదార్థాలకు బానిసంటే మరణమే, బానిసైన వ్యక్తి మాత్రమే కాక వారి కుటుంబం తద్వారా దేశం కూడా ఇబ్బంది పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కడప పోలీస్ కళా జాగృతి బృందం సుబ్రహ్మణ్యం,నరసింహులు, ఊహమ్ కుమార్, మీసక్ బాబు, శ్రీరామ్, మధు, సుశీల, కరుణాకర్ వారి ఆటపాట నాటికలతో విద్యార్థులను అల్లరిస్తూ మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలను చాలా చక్కగా సవివరంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. విష్ణువర్ధన్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ అంటే మరణం ఆ బారిన పడకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆదేశించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్లూరు శేషమహేశ్వరమ్మ మాట్లాడుతూ మత్తు పదార్థాలను డ్రగ్స్ భూతాన్ని తరిమి కొడతాం, డ్రగ్స్ రహిత సమాజం సమాజ సంక్షేమం దిశగా పయనిద్దామని పిలుపునిచ్చారు. వీరితో పాటు పులివెందుల పోలీస్ స్టేషన్ నుండి ఎస్ఐ నారాయణ, గంగాధర్ ,శ్రీనివాసులు, రామాంజనేయులు, నర్మదా, కాంతమ్మ పాల్గొని వారి విలువైన సమాచారాన్ని విద్యార్థులకు సవివరంగా అందించారు. యువతను రక్షిద్దాం వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుదాం విద్యార్థులచే మత్తు పదార్థాలు జోలికి వెళ్ళమని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ సాంబయ్య, ఎస్.జె.సరిత, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న తులసి రెడ్డి



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ పెండ్లిమర్రి మండల శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ భాష బుధవారం నంది మండలం లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతీ సంప్రదాయాల కు ప్రతి రూపాలన్నారు.రంజాన్ మాసం పవిత్ర మైన మాసమని,ఈ మాసం లోనే పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిందన్నారు. క్రమ శిక్షణకు,ధాతృత్వానికి,ధార్మిక చింతనకు మారుపేరు రంజాన్ అన్నారు.ఈ విందులో కాంగ్రెస్ నాయకులు శ్రేయుతులు అమర్ నాథ్ రెడ్డి,ఉత్తన్న,వెంకటేష్, రమణ, నాగరాజు, మదార్ పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో రమణారెడ్డి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలంలో జరుగుతున్న ఉపాధి పనులను పక్కాగా నిర్వహించాలని అలాగే సిబ్బంది పర్యవేక్షణ నిరంతరం ఉండాలని ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని చల్లగిరిగెల పంచా యతీలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. అనంతరం స్థానిక శ్రీ శక్తి భవన్లో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వ హించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఇంటిపన్ను, జిపిడిపి, ప్రభుత్వం నిర్దేశించిన వివిధ రకాల సర్వేలలో ప్రగతిని సమక్షించారు. ఇప్పటికే కలెక్టర్ తాగునీటిపై పలు రకాల సూచనలు అందజేశారని వాటన్నిం టినీ పాటించి వేసవిలో సమస్యలు రాకుండా చూడాలన్నారు. గ్రామాల లో పారిశుధ్యంపై దృష్టి సారించాలని, ఎక్కడ అపరిశుభ్రత ఉండ కూడదని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, రాజీవ్ రెడ్డి, మాబు రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ చొరవతో రంగనాథ స్వామికి కొత్త రథం



పులివెందుల మేజర్ న్యూస్ రంగనాథస్వామి కొత్త రథం (తేరు) నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది .60 లక్షలతో రథాన్ని నిర్మించడానికి గతంలో టెండర్లు జరిగాయి .ప్రభుత్వం మారడం తో అవి ఆగిపోయాయి ఇటీవల భక్తులు ఈ విషయాన్ని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దృష్టికి తెచ్చారు .ఆయన దేవదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకుపోయి ,దీని అవసరాన్ని వివరించడం జరిగింది .మంత్రి సంబంధిత అధికారులకు టెండర్లను ఆమోదించి ,పనులు ప్రారంభింప చేయాలనీ ఆదేశించారు .ఆమేరకు దేవాదాయ కమీషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసారు .ప్రభుత్వ నిర్ణయం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు .

# ధర్మానిది అంతిమ విజయం

## ధర్మ ప్రచారక్ వెంకట సుబ్బారెడ్డి



చాపాడు మేజర్ న్యూస్ : ధర్మ అధర్మముల మధ్య జరిగిన సంఘర్షణే మహాభారతం అని అంతిమ విజయం ధర్మానిదే అని ధర్మ ప్రచారక్ చాపాడు వెంకట సుబ్బారెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ కడప వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమములో భాగంగా మండల పరిధిలోని సీతారామపురం గ్రామం రామాలయంలో మహాభారతం అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ ధర్మాన్ని అతిక్ర మించిన, తిరస్కరించిన ఎలాంటి నష్టం జరుగుతుందోనని కౌరవుల ద్వారా మహాభారతం చూపించిందని తెలియజేశారు. మహాభారతం జీవిత పాఠాలను ఎన్నో తెలుపుతుందని, భారతం రాగద్వేషాలను వర్ణించిందని, సాంఘిక జీవనాన్ని వివరించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అసిస్టెంట్ గోపిబాబు పర్యవేక్షణలో జరిగింది. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నోరు శుభ్రంగా ఉంటే అనారోగ్య సమస్యలు రావు

## డాక్టర్ సతీష్ కుమార్





చెన్నూరు మేజర్ న్యూస్ : నోరు శుభ్రంగా ఉంటే అనారోగ్య సమస్యలు రావని వైద్యులు సతీష్,ప్రశాంతి అన్నారు. బుధవారం వరల్డ్ ఓరల్ హెల్త్ డే సందర్భంగా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి స్థానిక కెఓఆర్ కాలనీలో అవగాహనా ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోరు శుభ్రంగా ఉంటేనే అంత ఆరోగ్యం గా ఉంటుందని క్యాన్సర్ మూలకాలను నోటి ద్వారానే వస్తాయని కనుక నోటిని దంతాలను శుభ్రంగా ఉంచుకుంటే నోటి ద్వారా వచ్చే వ్యాధులను నివారించవచ్చునని పేర్కొన్నారు. నోరు, దంత సంరక్షణలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు టూత్పేస్టులు, మౌత్వాష్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో డాక్టర్ హరీష్, డాక్టర్ శివ శంకర్, హౌస్ సర్జన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా ఎరువులను వినియోగించవద్దు

## రైతులకు భూసార పరీక్ష పత్రాలు

ముద్దనూరు మేజర్ న్యూస్ : భూసార పరీక్ష ఫలితాలను అనుసరిస్తూ ఎరులను వినియోగించాలని, అలాకాకుండా ఇష్టానుసారంగా ఎరువులను వినియోగించవద్దని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు గ్రామ సచివాలయంలో భూసార పరీక్షా ఫలితాల పత్రాలను రైతులకు అందించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో రైతుల పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి, పరిశీలన కొరకు కడపలో ఉన్న భూసార పరీక్షా కేంద్రం నకు పంపడం జరిగింది అన్నారు. అనంతరం ఫలితాలకు సంబంధించిన సాయిల్ హెల్త్ కార్డ్స్ ను రైతులకు అందచేసి వాటిలో సూచించిన ప్రకారం సాగు చేసే పంటలకు ఎరువులు వాడుకోవాలని తెలియ జేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాల అనుసంధానం తో భూసార పరిరక్షణ పథకం క్రింద రైతులకు ఫలితాలకు సంబంధించిన కార్డులను అంద చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులకు భూ సార పరీక్ష కార్డు వల్ల కలిగే ఉపయోగం తోపాటు ఎరువులను ఏ విధంగా వాడుకోవాలి? ఎంత మేరకు వాడు కోవాలి? అన్న అంశాలను రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. రైతు తన పొలం లో భూసార పరీక్ష ఫలితాల అనంతరం ఏ మేరకు ఏయే పోషకాలు ఎంత మేరకు ఉన్నాయి, తదుపరి సాగు చేసే పంటకు ఎంత మోతాదులో ఎరువులను వాడుకోవాలి అన్న అంశాలను రైతులకు క్షుణ్ణంగా వివరించినట్లు తెలిపారు.ప్రతి రైతు ఈ సాయిల్ హెల్త్ కార్డును భద్రంగా ఉంచుకోవాలి అన్నారు. కార్యక్రమంలో, సంబంధిత సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నట్లు తెలిపారు.



# ఆశ్రమాలకు అండగా నిలవడం అభినందనీయం

కాశినాయన మేజర్‌న్యూస్ అభాగ్యులకు అనాథలకు సేవలందిస్తున్న ఆశ్రమాలకు అండగా నిలవడం అభినందనీయమని ఎస్పై పి హనుమంతు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఓబులాపురం గ్రామ సమీపంలో సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకా నంద సేవాశ్రమానికి షేర్‌ది విజన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లక్షరూపాయల విలువ చేసే బియ్యము, కందిపప్పు, దుస్తులు, బట్టలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వంట సామాగ్రి వంటివి ఎస్పై చేతుల మీదుగా సంస్థ అధ్యక్షుడు పొదిలి నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పై హను మంతు మాట్లాడుతూ పోరుమామిళ్ళకు చెందిన పొదిలి నారాయణ అనే వ్యక్తి వ్యాపారరీత్యా తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంలో స్థిరపడినప్పటికీ సేవ ద్వారానే మానవ జీవితానికి పరిపూర్ణత సిద్ధిస్తుందని భావించి తన సంపాదనలో కొంత భాగాన్ని మరియు తన మిత్రుల సహకారంతో షేర్ ది విజన్ అనే సేవా సంస్థను స్థాపించి రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ఆశ్రమాలకు, పేదలకు సేవలు అందించడం ప్రశంసనీయమన్నారు. అనంతరం పొదిలి నారాయణ చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమంటూ ఎస్పై హనుమంతు, సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి శాలువా, జ్ఞాపిక తో సత్కరించారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకురాలు రామ తులసి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.




# అడవికి నిప్పు మానవ మానుగడకు ముప్పు




బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ జిల్లా అటవీ శాఖ అధికారి వినీత్ కుమార్ ఐ ఎఫ్ ఎస్ ప్రొద్దుటూరు సబ్ డివిజన్ అటవీ అధికారి దివాకర్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల రేంజ్ ఆఫీసర్ రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో అటవీ సిబ్బంది మల్లేపల్లి సెక్షన్ పరిధిలోని మల్లేపల్లి జెడ్పిహెచ్ స్కూల్ నందు విద్యార్థులకు ఎర్రచందనం అక్రమ రవాణా, వణ్య ప్రాణుల వేటాడడం మరియు అడవికి నిప్పు పెట్టడం వలన కలిగే నష్టాలు కఠినమైన అటవీ చట్టాల గురించి మైదుకూరు వీరభద్ర కళాజాత" వారిచే అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మల్లేపల్లి జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయు లు అటవీ సెక్షన్ ఆఫీసర్ జీవి రమణ, బీట్ ఆఫీసర్స్ నారాయణ స్వామి,క్రిష్ణయ్య,కరుణాకర్, భారతి,వీరప్రతాప్ మరియు బేస్ క్యాంపు, మొబైల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు


# ప్రభుత్వ పాఠశాల, సచివాలయాల సందర్శన



ముద్దనూరు మేజర్ న్యూస్: గ్రామాల సందర్శన కార్యక్రమంలో భాగంగా బుధ వారం ముద్దనూరు మండలంలోని తిమ్మాపురం గ్రామాన్ని సందర్శించినట్లు ముద్దనూరు ఎంపీ డీవో ముకుందారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, సచివా లయం, అంగన్వాడి పాఠశాలలతో పాటు ఉపాధి హామీ, ఎస్ డబ్ల్యూ పిసి, గార్బేజ్ కలెక్షన్‌లను సందర్శించి అవసరమైన సలహాలు సూచనలను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్య దర్శి మోహన్‌రాజా, సచివాలయసిబ్బంది, ఉపాధిసిబ్బంది పాల్గొన్నట్లు ఎంపీడీవో వివరించారు.

# బాబు కడపపై కక్షయేల?

### పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ రాయలసీమ ఎంతో వెనకబడిన ప్రాంతం. ఈ ప్రాంతంలో వ్యవసాయానికి భూములు తక్కువగా ఉంటాయి నీటిపారుదల సౌకర్యము చాలా తక్కువ. ఇటు వంటి ప్రాంతాన్ని పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చేయవలసి ఉన్నప్పటికీ ఇంతవరకు ఏమీ చేయలేదు, పెద్దపెద్ద పరిశ్రమలు వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి రావాలంటే కొంచెం కష్టంతో కూడుకున్న పని. ఒకవేళ పెద్దపెద్ద కర్మాగారాలు ఏర్పడినప్ప టికిని అక్కడ ఉద్యోగ అవకాశాలు నైపుణ్యం కలిగిన ఇతర ప్రాంత ప్రజలు పొందే దానికి అవకాశం ఉంటుందే కానీ స్థానిక ప్రజలకు అటువంటి అవకాశం ఉండదు. స్థానిక ప్రజలు వారికి అందుబాటులో ఉన్న నిధులను ఉపయోగించుకుని చిన్న మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకుంటే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా దొరుకు తాయి. చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు కోసం అవగాహన మరియు శిక్షణ తరగతులు నిర్వహించే కార్యాలయాన్ని కడప సమీపంలోని కొప్పర్తి పారిశ్రామికవాడ నుంచి అమరావతి ప్రాంతానికి తరలించటం సిగ్గుచేటు దారుణం ఘోరం మోసం రాయలసీమ ప్రాంతానికి కడప కేంద్రంగా ఉంటుంది ప్రకాశం నెల్లూరు చిత్తూరు అనంతపురం, కర్నూలు ప్రాంతాలకు సమదూరంలో కడప ఉంటుంది, అటువంటి కడపలో ఉన్నచిన్న మధ్యతరహా పరిశ్రమల శిక్షణా కేంద్రాన్ని అమరావతి ప్రాంతానికి తరలించడం దురదృష్టకరం. రాయలసీమ ప్రజలారా మన రాయలసీమ ప్రాంతానికి జరుగు తున్న అన్యాయాన్ని గుర్తించండి ప్రాంతం అభివృద్ధి కోసం జరిగే పోరాటాలకు తగు సహాయ సహకారాలు అందించాలి పోరాడాలి. ఆంధ్ర ప్రగతి గ్రామీ ణ బ్యాంకు కేంద్ర కార్యాలయాన్ని కూటమి ప్రభు త్వం అమరావతి ప్రాంతానికి తరలిస్తా ఉంది. నాయ కులు ఎప్పుడైనా పౌరుషాలకు, పంతాలకు, గొప్పలకు పోకుండా ప్రజలకు ఏది ఉపయోగకరమైతే అది చేసేటటు వంటి మనస్తత్వం కలిగి ఉండాలి. కానీ ప్రస్తుతం ఉన్నటువంటి పాలకులు ప్రజలు ఏమైపోతే ఏమి మా యొక్క రాజకీయ లక్ష్యాలు నెరవేరితేచాలు అనే కోణంలో ఆలోచించడం చాలా చాలా దురదృష్టకరం.

డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాల యాన్ని కడపలో స్థాపించినారుగత ప్రభుత్వం చివరి పని దినాలలో కడపకు సమీపంలోనే యోగివేమన యూనివర్సిటీ దగ్గరలో 110 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించడం జరిగినది. కడప ప్రాంతంలో ఉన్న అన్ని కార్యాలయాలను తన లక్ష్యసిద్ధి కోసం అమరావతి ప్రాంతా నికి తరలిస్తున్నారు ఇటువంటి విషయాల మీద గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీలతో కలసి పోరాటం చేస్తున్నప్పటికిని కూటమి ప్రభుత్వము ఏ ఒక్క చిన్న ప్రకటన చేయకపోవటము శోచనీయము.

# పెద్ద కుడాల గ్రామంలో రిచ్ కిడ్ సినిమా షూటింగ్

లింగాల మేజర్ న్యూస్ లింగాల మండలం పెదకుడాల గ్రామంలో రిచ్ కిడ్ సినిమా షూటింగ్ జరుగుతుండడంతో గ్రామంలో ప్రజలు సినిమా షూటింగ్ చూసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా మా ఊరి సినిమా ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి (బుల్ రెడ్డి) ఈ రిచ్ కిడ్ సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. డైరెక్టర్ షఫీ ఆధ్వర్యంలో ఈ సినిమా చిత్రీకరిస్తా ఉన్నారు. బుధవారం ఈ సినిమాలోని సన్నివేశంలో భాగంగా బుల్ రెడ్డి ఎద్దుతో ఫైట్ సీన్ రియల్ గా చేయడంతో ఎద్దు అతని తలతో కుమ్మడంతో అతనికి గాయాలయ్యాయి అయినా కూడా సినిమా మీద ఉన్న ఇంట్రెస్ట్ తో గాయాలను లెక్కచేయకుండా ఆ ఎద్దును వచపరచుకొని దాన్ని ముక్కుతాడును పట్టుకొని సక్సెస్ ఫుల్లుగా రియల్ గా నటించాడు. ఈ సన్నివేశాన్ని చూసి అక్కడ ఉన్న ప్రజలు అయ్యో పాపం సినిమా అంటే ఇంత కష్టం ఉంటుందని ఆశ్చర్యానికి గురయ్యారు.



# 28న చాపాడు మండల సర్వసభ్య సమావేశం

### ఎంపీడీవో వీర కిషోర్



చాపాడు మేజర్ న్యూస్ : చాపాడు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 28వ తేదీన నిర్వహించబడు నని ఎంపీడీవో వీర కిషోర్ తెలిపారు. 28వ తేదీన శు క్రవారం ఉదయం 10 గంటల నుండి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో గల సభా భవనము నందు ఈ సమావేశం జరుగునని తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, సర్పంచులు అన్ని శాఖలకు సంబంధించిన మండల అధికారులు తప్పక నివేదికలను ఒకరోజు ముందే సమర్పించి 28వ తేదీన జరుగు సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరారు.

# దివ్యాంగుల పించన్లకు ప్రభుత్వం కోత పెట్టడం తగదు

### హ్యూమన్ రైట్స్ నేత సుంకేసుల బాదుల్లా




కడప ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్) ఏపీ ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చే పింఛన్‌లను కోత మొదలుపెట్టడం దుర్మార్గమని హ్యూమన్ రైట్స్ స్టాండింగ్ కమిటీ సభ్యులు సుంకేసుల బాదుల్లా అన్నా రు.బుధవారం కడప రిమ్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పింఛన్ల వెరిఫికేషన్ అని వృద్ధులను నానా అవస్థలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు పూర్తి చెవుడు మూగ ఉన్నా, బలవంతంగా మాట్లాడు వినపడిందా అని మరి డాక్టర్లు ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. డాక్టర్లకు ప్రభుత్వం కోతకు టార్గెట్ ఇచ్చినట్లు ఉందని కనీస సౌకర్యాలు లేకపోవడంతో దారుణమన్నారు.త్రాగు నీళ్లు. కుర్చీలు గాని ఏర్పాటు చేయక పోవడం దారుణమని దీన్ని హ్యూమన్ రైట్స్ ఖండిస్తోందని చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కలసపాడు: మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామానికి చెందిన కొత్తపల్లి రాజారెడ్డి (42 అనే యువకుడు మంగళవారం రాత్రి తన స్వగ్రామము నుండి పోరుమామిళ్లకు బైకులో వెళుతుండగా లింగారెడ్డిపల్లె శంకవరం మధ్యలో ఎదురుగా వస్తున్న బైకు ఢీకొట్ట దంతో రాజారెడ్డికి తీవ్ర గాయాలు కావడం తో వెంటనే పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి అనంతరం మెరుగైన వైద్యచికిత్స కొరకు కడప రిమ్స్‌కు తరలించారు. బాధితుడు చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని స్వగ్రామానికి తీసుకుని వస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## - టిడిపి నేత రితేష్ రెడ్డి



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ బుధవారం ఉదయం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి బద్వేల్ నియోజకవర్గం సమన్వయకర్త రితేస్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన ప్రజావేదికలో బద్వేల్ నియోజకవర్గస్థాయి పలువురు ప్రజలు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకుపోయారు, ప్రజా సమస్యలు తెలుసుకున్న రితేస్ రెడ్డి ఆయా శాఖ అధికారులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు,ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు వెంగళ్రెడ్డి, మున్సిపల్ నాయకులు మిత్తి కాయల రమణ, రవికుమార్ రెడ్డి, కనుమరుల పూటి ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంతు, సింగసాని బుజ్జి డిష్ ప్రతాప్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు


# పూజ ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి : డివైఎఫ్ఐ డిమాండ్

జమ్మలమడుగు మేజర్ న్యూస్:ప్రొద్దుటూరు మండలం లోని చౌడూరు వద్ద ఉన్న పూజ ఇంటర్నేషనల్ స్కూల్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు.బుధవారం నాడు జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయంలో ఏవో మనోహర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గత శుక్రవారం నాడు పూజఇంటర్నేషనల్ స్కూల్లో డీన్ 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పై విచక్షణారహితంగా ప్లాస్టిక్ పైపుతో కొట్టడం జరిగిందని ఈ జరిగిన సంఘటనపై తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడం కూడా జరిగిందన్నారు.తర్వాత జిల్లా విద్యాశాఖ అధికారులకు ఉన్న ఫిర్యాదు చేశారన్నారు. కానీ గడిచిన ఎన్ని రోజులైనా గాని డీన్ పైన గాని,స్కూల్ యాజమాన్యం పైన గాని ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. గతంలో కూడా విద్యార్థులను స్కూల్ యాజమాన్యం స్కూల్ గేటు బయట వాచ్మెన్ లాగా రికార్డెడ్ బుక్కులు రాసుకునే విధంగా గేటు వాచ్మెన్ గేటు తీసే విధంగా విద్యార్థులను ఉపయోగించుకున్నారని అన్నారు. స్కూల్లో అనేక అనుమానాలు రేకెత్తించే సంఘటనలు కూడా జరిగాయని ఆరోపణలు బహిరంగంగా



వినిపిస్తున్నాయన్నారు. స్కూల్ యాజమాన్యం విద్యార్థుల విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. విద్యార్థిని గాయపరిచినటువంటి డీన్ పై చర్యలు తీసుకొని పూజ ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నరసింహ, రమేష్,రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ పదవ తరగతి పరీక్షలు మార్చి-2025కు సంబం ధించి ఈరోజు అనగా 26-03-2025 వ తేది భౌతికశాస్త్రం పరీక్ష కడప జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షల నిర్వహణ పకడ్బందీగా జరిగింది. జిల్లాలో 161 సెంటర్స్ లలో రెగ్యులర్ 27877 మందికి గాను 27730 మంది హాజరు అయ్యారు. 147 మంది గైర్హాజరు అయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు 191 మందికి గాను 172 మంది హాజరు అయ్యారు. 19 మంది గైర్హాజరు అయ్యారు. 13 మంది ఫ్లైయింగ్ స్వాడ్ బృందాలు 70 సెంటర్స్‌లను, 88 సెంటర్ లకు సిట్టింగ్ స్వాడ్‌లను కేటాయించబడినది. కడప జిల్లా నోడల్ ఆఫీసర్ శ్రీ బి.మధుసూధనరావు గారు 3 సెంటర్స్, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, కడప (ఆర్జెడిఎస్ఈ) శ్రీ కె. శామ్యూల్ కడప పట్టణం నందు రెండు సెంటర్లను జిల్లా విద్యాశాఖాధికారి యస్.షంషుద్దీన్ సెంటర్లను నాలుగు పరిశీలించారు. ప్రశాంత వారతవరణం లో పరీక్షలు జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి యస్, షంషుద్దీన్ తెలిపారు

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై ప్రభుత్వం న్యాయబద్ధంగా దర్యాప్తు చేపట్టాలి

కడప ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్)కడప నగరం 48 డివిజన్ లోని కృపా కాలనీ నందు న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మల ఆధ్వర్యంలో రాజమం డ్రిలో పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ అనుమానస్పద మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబం సభ్యులకు, బంధుమిత్రులు క్రైస్తవుల ఓదార్పు కొరకు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదే విధంగా న్యాయ బద్ధంగా పోస్టుమార్టం రిపోర్ట్ రావాలని, పాస్టర్ మృతి కి కారణాన్ని పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని పూర్తిగా దర్యాప్తు చేయాలని కోరారు. ఒకవేళ దాడి చేసి హత్య జరిగివుంటే దోషులపై చర్యలు తీసుకొని క్రైస్తవులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలందరూ అపోహలు వీడి శాంతి యుత వాతావరణంలో సాగాలని దేశ ప్రజలకు వెన్నెముకై ప్రజల క్షేమాభివృద్ధి లో ఆధ్యాత్మికతలో పెంచుతున్న దైవజనుని కోల్పో వడం చాలా



బాధాకరమని భావో ద్వేగాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో విశ్వాసులు పి.రవితేజ, శాంతిరాజు, నరసయ్య, రోజా, సుగుణమ్మ, సమాధానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 3న వైవీయూలో ఉద్యోగ రిక్రూట్మెంట్ డ్రైవ్

## బయోకాన్ మల్టీ నేషనల్ కంపెనీ రాక

## పోస్టర్ విడుదల చేసిన వైవీయూ ప్రిన్సిపల్, రిజిస్ట్రార్



కడప ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్) యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏప్రిల్ 3వ తేదీన క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి తెలిపారు. విద్యాలయ కులస చివులు, ప్లేస్మెంట్ సెల్ ప్రతినిధు లతో కలిసి ఉద్యోగ డ్రైవ్ కి సంబం ధించిన పోస్టర్ను విశ్వవిద్యాల యంలోని వీసీ చాంబర్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాల ఎంపికలకు ప్రముఖ మల్టీ నేషనల్ బయో ఫార్మషుటికల్ కంపెనీ బయో కాన్ విద్యాలయానికి రానుందని తెలిపారు. బయోకాన్‌తో మీకెరీర్‌ను ప్రారంభించాలనుకునేవారికి అద్భుత అవకాశమన్నారు. మీరు అప్రెంటిస్‌షిప్ అవకాశంపై ఆసక్తి కలిగి ఉండి ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో అనుభవాన్ని పొందాలం టే, మీ రెజ్యూమెలతో పాటు ఎంపిక ప్రక్రియ కోసం రావాలని సూచించారు. బయోకాన్ కంపెనీ లోని ప్రొడక్షన్ విభాగంలో చేరేందుకు బీఎస్సీ కెమిస్ట్రీ,ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, డిప్లొమా - కెమికల్, బీటెక్ - కెమికల్ అర్హతలు కలిగి ఉండాలన్నారు. క్వాలిటీ కంట్రోల్ విభాగములో ఉద్యోగాల కోసం ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ అర్హతలు ఉండాలన్నారు. ఇంజనీరింగ్ అండ్ మెయింటెనెన్స్ విభాగాలలో ఉద్యోగాల కోసం మెకానికల్, ఈఈఈ,ఈసీ, ఇన్‌స్ట్రుమెంటేషన్‌లో బిఈ, బీటెక్, డిప్లొమా అర్హతలు ఉన్నవారు అర్హులన్నారు. 2023, 2024, 2025 బ్యాచ్‌లలో చదివిన, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు మాత్రమే డ్రైవ్ లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. విద్యార్థులు వారి బయోడేటా తో విశ్వవిద్యాల యంలోని ఏపీజే అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయ ప్రాంగణంలో జరిగే ఇంటర్వ్యూలకు నేరుగా హాజరు కావాలన్నారు. ఎంపికైన వారు హైదరాబాద్ వైజాగ్ నగరాలలో జాబ్ చేయాల్సి ఉంటుందన్నారు. అర్హులైన విద్యార్థులు ఏ కళాశాలలో చదివినప్పటికీ డ్రైవ్‌కు హాజరు కావచ్చున్నారు.కుల సచివులు ఆచార్య పద్మా మాట్లాడుతూ డ్రైవ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆచార్య చంద్రశేఖర్, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య విజయభారతి, డాక్టర్ బి రెడ్డయ్య, డాక్టర్ ప్రశాంతి మాదక్క, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సరళ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను పరామర్శించిన వైఎస్సార్సీపీ నాయకులు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణ పరిధిలోని నూతన ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలో పాఠశాలకు వెళ్తున్న విద్యార్థుల ఆటో ఎదురుగా వస్తున్న స్కూటర్ ను తప్పించబోయి అదుపు తప్పి బోల్తా పడిన సంఘటన గాయపడిన విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్న విషయం తెలుసుకున్న మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్, మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జేసీయస్ ఇంచార్జి పార్నపల్లి కిషోర్, నియోజవర్గ విద్యార్థి విభాగ నాయకులు జశ్వంత్ రెడ్డి ఆసుపత్రి కి వెళ్లి డాక్టర్ లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పట్టించుకోకుండా ఓవర్ లోడ్ తో వెళ్లే వాహనాలను సీజ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గాయపడిన విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## కాశినాయన జ్యోతి క్షేత్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిచూపిస్తాం

### బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**కాశినాయన మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి జ్యోతి క్షేత్రానికి అనుమతులు వచ్చేలా కృషి చేస్తామని క్షేత్ర అభివృద్ధికి ఏమి చేయాలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి లోకేష్, కేంద్ర ప్రభుత్వంతో అన్ని విధాల సానుకూలత వచ్చేవరకు పోరాటం జరుపుతారని తెలిపారు. గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న అవినాష్ రెడ్డి గతంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి జ్యోతి క్షేత్రానికి ఏమి చేశాని ప్రశ్నించారు. పార్లమెంటులో మాట్లాడిన వైసీపీ ఎంపీ మేడా రఘునాథరెడ్డి దొంగ మాటలు మాట్లాడాడని ఎద్దేవా చేశారు.కాశీనాయన జ్యోతిక్షేత్రానికి 13 ఎకరాలు అనుమతులు తీసుకొని సకల సౌకర్యాలు సమకూరుస్తా మని పేర్కొన్నారు. కాశి నాయన మండల వాసి వైసీపీ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి జ్యోతి క్షేత్రానికి ఏమి చేశారు అని ప్రశ్నించారు. త్వరలోనే జ్యోతి క్షేత్రం పూర్వ వైభవం కన్నా ఎక్కువ రేట్లు అభివృద్ధి చేసి చూపిస్తామని తెలియజేశారు.

## 30 ఆదివారమున ఉగాది పండుగ ఆచరించాలి



**పులివెందుల మేజర్‌న్యూస్:** ఈ నెల 29 శనివారం రోజున సూర్యగ్రహణం ఏర్పడదని, చరవాణి యూట్యూబ్ లలో అనవసరంగా శాస్త్ర విరుద్ధంగా అమావాస్య రోజు గ్రహణం ఉందని అనవస రంగా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఈ విషయాన్ని ఎవ్వరూ పరిగణలోకి తీసుపోరాదని, మన భారతదేశం లోనే కాక ఎక్కడ రేపు అమావాస్యకు గ్రహణం లేదని, మరియూ ఈనెల 3౦వతదీన ఉగాది పండుగ యధాతథం విధిగా ఆచరించు కోవాలని, ఉదయాన్నే పాడ్యమి తిథి ఉన్నందున ఉదయం 6గం౦? మంటి. 12 గంలోపు . ఉగాది పండుగ ఆచరణకు యొగ్యమని మరియూ సాయంత్రం పంచాంగ శ్రవణాధి కార్య క్రమములకూ శుభప్రదమని రాబోయే సంవత్సరం విశ్వావసు నామం విశ్వమంతా శుభప్రదంగా ఉంటుందని, ఆదివారం రవి ఆధిపత్యంతో ఈ సంవత్సరం రావడం శుభ్రప్రదమని పంచాగ విశ్లేషకులు, పురోహితులు, రామ్ కుమార్ శర్మ ప్రజలకు తెలియజేశారు

## రోడ్డు వెడల్పు పనులకు సహకరించండి : తహశీల్దార్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేంపల్లెలో చేపట్టే రోడ్డు వెడల్పు పనులకు కడప రోడ్డులో ఉన్న గృహ యాజమానులు సహకరించాలని తహశీల్దార్ హరినాథ్ రెడ్డి కోరారు. బుధవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి నుండి పాత జిల్లా పరిషత్ బాలికల పాఠశాల రహదారి వరకు ఉన్న గృహాలకు రోడ్డు భవనాల శాఖ అధికారులు తహశీల్దార్ సమక్షంలో కొలతలు వేసి మార్కింగ్ వేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భవనాల శాఖ అధికారులు మార్కింగ్ వేసిన వరకు గృహాలను యాజమాలను తొలగించాలని కోరారు. ప్రభుత్వం నష్టపరిహారం కూడ ఇచ్చిందని చెప్పారు. గతంలో మార్కింగ్ వేసిన కొన్ని గృహలు రోడ్డు పరిధిలోకి వున్నాయని వాటిని కచ్చితంగా తొలగించాల్సాదే అన్నారు. త్వరితగతిన గృహ యాజమానులు మార్కింగ్ వేసిన చోటికి తొలగించి డ్రెయినేజీ పనులు జరిగేందుకు సహకరించాలని కోరారు. పండుగలు పూర్తి అయిన తర్వాత రోడ్డు పరిధిలో ఉన్న గృహ యజమానులు వారి గృహలను తొలగించి మరమ్మతులు చేసుకోవాలని కోరారు. నిబంధనలను విరుద్ధంగా వ్యవహరిస్తే మాత్రం అధికారులే తొలగించాల్సి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అధికారులు మనోహర్ రెడ్డి, గణేష్ రెడ్డి, సర్వేయర్లు, ఆర్ఐ లోకేష్, రోడ్డు భవనాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీ కాంక్షతోనే కొండయ్య పార్టీ మారారు

### గోపవరం మాజీ సర్పంచ్ దేవీ ప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పదవీ కాంక్షతోనే గోపవరం పంచాయతీ నాయకులు కొండయ్య పార్టీ మారారని గోపవరం మాజీ సర్పంచ్ దేవీ ప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పదవీ కాంక్ష కోసం పార్టీ మారే వ్యక్తి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం సహేతుకం కాదన్నారు. బిసిలకు రాచమల్లు అన్యాయం చేయలేదని, ఉప సర్పంచి పదవి విషయంలో ఆయన ఒప్పందాన్ని ఉల్లంఘించలేదని, వార్డు మెంబర్స్ అభిప్రాయం కనుకోవాలనే చెప్పారని, కానీ కొండయ్య కోడలు, గోపవరం 15వ వార్డు మెంబర్ రమాదేవి ఆ సమావేశంలో పాల్గొనకపోగా టిడిపి వారితో సన్నిహితంగా వున్నారని వివరించారు. రాజకీయాల్లో మరో పార్టీ తో సన్నిహితంగా వుండే వ్యక్తిలకు పదవి ఏరకంగా ఇస్తారని ప్రశ్నించారు. కొండయ్య ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని, అతనికే తాము 41 లక్షల రూపాయలు తిరిగి ఇచ్చామని తెలిపారు. నేటి ఉప సర్పంచి ఎన్నికలలో మెజారిటీ దృష్ట్యా వైసీపీ కే పదవి దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గోపవరం పంచాయతీ నాయకులు లాల్ బాష, దస్తగిరి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

### ప్రజలకు అవగాహన కల్పించిన కడప ట్రాఫిక్ పోలీసులు



కడప క్రైమ్ - మేజర్ న్యూస్ రహదారి ప్రమాదాల నివారణ లక్ష్యంగా కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప ట్రాఫిక్ సిఐ డి.కె జావెద్, కె.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం కడప నగరంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వ హించి, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఆటోలకు ఫ్లెక్సీలు, స్టికర్లు అంటించి విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ డి.కె జావెద్ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. హెల్మెట్ ధరించని వారిపై ఏంవి యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత, మీ కుటుంబం ఆనందం గురించి ఆలోచించాలని ట్రాఫిక్ సిఐ డి.కె జావెద్ సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది, కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తట్టుకోలేక గొర్రెల కాపరి ఉరి వేసుకుని మృతి



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామ పంచాయతీలో కొండపేట గ్రామ దళిత కాలనికి చెందిన యండూరి జోసప్ప(45) బుదవారం మృతి చెందారని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు..కూలీ పనులకు వెళుతూ పూట గడవడం కష్టమని భావించిన జోసప్ప గొర్రెలను మేపు కుంటూ కుటుంబాన్ని పోషించుకొనేందుకు సిద్ధపడిన బాధితుడు ఏడు లక్షల రూపాయలు డబ్బులు అప్పు తెచ్చుకొని గొర్రెల పెంపకంచేసు కుంటు, మేపుకుంటుండగా, అప్పుతెచ్చుకుని జీవాలను మెపుకుంటు న్నప్పటికీ గొర్రెల వల్ల ఆదాయం రాక పోవడం అప్పుగా తెచ్చున్న వారికి డబ్బు చెల్లించ లేక అల్లాడుతున్న బాధితుడు ఎటూ తేల్చుకోలేక అప్పుల బాధ తట్టుకో లేక గొర్రెల కాపరి ఉరి వేసుకుని మృతి చెందినట్టు వారి కుటుంబ సభ్యులు బందువులు దిగ్భ్రాంతికి గురయ్యారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి కలసపాడు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి వుంది.

## భూమి పూజకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మను ఆహ్వానించిన కమిటీ సభ్యులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణా నికి సమీపంలోని బండి నరవ ప్రాంతంలో కడప జిల్లాలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన దేవాలయ సము దాయ నిర్మాణంలో భాగంగా ఏప్రిల్ 13వ తేదీన జరగబోవు శ్రీ నందీశ్వర స్వామి దేవాలయం (108శివలింగముల) భూమి పూజ కార్యక్రమానికి టిడిపి బద్వేల్ మాజీ శాసన సభ్యులు విజ యమ్మ తాలూకా టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డిను భూమి పూజ కార్యక్రమానికి ఆహ్వానించినట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలి పారు. జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డిని ఆహ్వానించ నున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో బండి నరవ దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాసులు, కమిటీ సభ్యులు వాకా చంద్రశేఖర్, వడ్డమాను రాజారెడ్డి, పెద్దిరెడ్డి, వెంకట రెడ్డి, రమణారెడ్డి, ఫణీరావు స్వామి, కలవకూరి రమేష్, కల్లూరు రామ్‌భూపాల్‌రెడ్డి, బీరం రామకృష్ణారెడ్డి ,రాంభూపాల్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సుబ్బరాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నట్లు తెలిపారు.

# పదవ తరగతి ప్రశ్నాపత్రం లీక్ నిందితులు అరెస్ట్..!!

**నిందితుల నుంచి 4 సెల్ ఫోన్లు, ప్రశ్నాపత్రం, గుర్తింపు కార్డులు స్వాధీనం. 9 మందిపై కేసు నమోదు**

**వల్లూరు బాయ్స్ హై స్కూల్ నందు 24 వ తేది పదవ తరగతి మ్యాథ్స్ పేపర్ లీక్ విషయం విధితమే**


**డిఇఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన వల్లూరు పోలీసులు**



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : కాజీపేట మండలం అల్లాడుపల్లె క్రాస్ వద్ద నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు.కమలాపురం పోలీస్ స్టేషన్ లో నిందితులను విచారించిన డిఎస్పి వెంకటేశ్వర్లు, సిఐ రోషన్, ఎస్సై ప్రతాపరెడ్డి. విచారణ అనంతరం పలు సెక్షన్ల పై బాధ్యులైన 9 మందిపై కేసు నమోదు.నిందితులను కడప డిఎస్పీ కార్యాలయానికి తరలింపు డీఎస్పీ. డిఎస్పీ కార్యాలయంలో నిందితులతో చిత్రీకరించిన ఫోటో, ప్రెస్ నోట్ విడుదల చేశారు. అనంతరం అరెస్ట్ అయిన నిందితుల వివరాలను తెలిపారు. నిందితులు సాయి మహేష్, విగ్నేశ్వర్ రెడ్డి, యన్. రామసుబ్బారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రావణి, మధు యాదవ్, రామకృష్ణమూర్తి, శ్రీనివాసులురెడ్డి, రమణగా పేర్కొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు,బ్రెడ్ పంపిణీ**



వేంపల్లి, మేజర్‌న్యూస్: ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి జన్మ దిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు నాయకులు, తరలివచ్చారు. వేంపల్లిలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో మాజీ ఎంపిటిసి జివి. రమణ ఆద్వర్యం లో కేక్ కట్ చేసి పం డగ వాతావరణంలో రాంగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహిం చారు. అనంతరం వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేశారు.నియోజవర్గ సమస్యల పరిష్కారం కృషి చేస్తున్న ఎమ్మె ల్సీ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయాల్లో ఆయన అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ సుబ్బారెడ్డి, ఆర్ వి రమేష్, పోతిరెడ్డి శివ, కావలి భాను కిరణ్, ప్రకాష్, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, జయశంకర్ రెడ్డి, సాయి కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: వేంపల్లి జడ్పిటిసి సభ్యులు శ్రీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి మాతృమూర్తి శ్రీమతి లక్ష్మీ నరసమ్మ వయో భారం తో స్వర్గస్థులు అయ్యారు.ఆవిడ భౌతిక కాయానికి రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న,వెంకటేష్, రమణ, నాగరాజు తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.ఆవిడ పవిత్రాత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ముస్లిం సోదరుల ఆత్మీయ ఇఫ్తార్ విందు కార్యక్రమం

**ముఖ్య అతిథులుగా పురపాలకులు జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లాహ్**




పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీరా మ థియేటర్ వద్ద ఉన్న పాత ఈదుగా ఆతిక్ మసీద్ లో బుధవారం జిల్లా వైసీ పీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లాహ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయ డం జరిగింది. ముస్లిం సోదరుల ఆత్మీయ ఇస్తారు విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని నూరుల్లాహ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నూరు ల్లాహ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జ్ వైయ స్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి మరియు కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమ ఇఫ్తార్ విందుకు హాజరైన ముఖ్య అతిథులకు ముందుగా ప్రత్యేక ఆహ్వానం పలికి దృశ్యాలువతో సత్కరించారు. అనంతరం ఉపవాసం విడిచే సమయంలో పళ్ళు ఫలహారాలతో మసీదులో మత పెద్దల ఆధ్వర్యంలో నమాజ్ పాటించి పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి కో సం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నూరుల్లాహ్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు భోజన కార్యక్రమాలలో ముఖ్య అతిధులు ముస్లిం సోదరులు పా ల్గొన్నారు. అనంతరం వైయస్ మనోహర్ రెడ్డి గారి తరుపున ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు సోదరీమణులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఆతిక్ మసీద్ కమిటీ సభ్యులు మరియు ముస్లిం మత పెద్దలు ముత్తవలీలు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల


# ఢిల్లీ ప్రయాణం

**జాతీయ పార్టీ సమావేశంలో పాల్గొననున్న నేతలు**




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : కడప, బుధవారం: జాతీయ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొనేందుకు కడప జిల్లా కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలోకి వెళ్లారు. బుధవారం కడప విమానాశ్రయం నుండి ఢిల్లీకి విమానంలో బయలుదేరిన వారిలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి, జమ్మలమడుగు అసెంబ్లీ సమన్వయకర్త సింగం శివ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గౌస్ పీర్, పుల్లూరు బాషా ఉన్నారు. ఈ నాయకులు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో, సీనియర్ నాయకులు శ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మరియు ఇతర అగ్రశ్రేణి నేతల సమక్షంలో జరిగే సమావేశంలో పాల్గొంటారు.

## లక్ష్మీ నరసమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: వేంపల్లి జడ్పిటిసి సభ్యులు శ్రీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి మాతృమూర్తి శ్రీమతి లక్ష్మీ నరసమ్మ వయో భారం తో స్వర్గస్థులు అయ్యారు.ఆవిడ భౌతిక కాయానికి రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న,వెంకటేష్, రమణ, నాగరాజు తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.ఆవిడ పవిత్రాత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అడవికి నిప్పు మానవాళికి ముప్పు

**అటవీ రేంజ్ అధికారి రఘునాధ రెడ్డి**

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: అడవికి నిప్పు పెట్టడం వల్ల మానవాళికి పెనుముప్పు వస్తుందని పోరుమామిళ్ల అటవీ అధికారి రఘునాథరెడ్డి పేర్కొన్నారు పోరుమామిళ్ల అటవీ రేంజ్ పరిధిలోని మల్లేపల్లి సెక్షన్ లో ఉన్న మల్లెపల్లె జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నందు జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ %×ఖీూ% పొద్దుటూరు సబ్ డివిజన్ అధికారి ఎన్ దివాకర్ ఆదేశాల మేరకు ఎర్రచందనం అక్రమ రవాణా వణ్యప్రాణులను వేటాడడం అడవికి నిప్పు పెట్టడం చేయడం వలన కలిగే నష్టాలను గురించి మరియు కఠినమైన అటవీ చట్టాల గురించి మైదుకూరు శ్రీ వీరభద్ర కళా జాతర వారిచే విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రేంజ్ అధికారి రఘునాధ రెడ్డి మాట్లాడుతూ అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు అడవులు వలన మానవులకు అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయని ఆయన తెలిపారు అడవుల వల్లే వర్షాలు వస్తున్నాయని అడవుల నశిస్తే వర్షాలు రాక పంటలు పండగ మానవాళి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన తెలిపారు అడవుల్లో వన్యప్రాణులు వివిధ ఔషధ మొక్కలు ఉండటం వల్ల మానవులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అన్నారు ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి జీవీ రమణ బీట్ అధికారి నారాయణ కరుణాకర్ కృష్ణయ్య భారతి వీరభద్రయ్య దేస్ అధికారులు క్యాంప్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.